


WWW.VIJAYAKERATAM.COM RNI: APTEL/2010/34724

తెలుగు దినపత్రిక

# విజయ కెరటం

నిజం మా ధ్యేయం - ప్రజలే మా లక్ష్యం

VIJAYA KERATAM TELUGU DAILY




సెప్టెంబర్ 3 గురువారం 2026 | సంపుటి : 18 | సంచిక : 211 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : యం.డి.మక్సూద్ అహ్మద్

THURSDAY SEPTEMBER 3 2026 | VOL:18 | ISSUE: 211 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:MD. MaKsood Ahmed

## డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్: సీఎం విజయ్ ప్రకటన

**రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసుల ఎత్తివేతకు సీఎం విజయ్ ఆదేశం**

**గత డీఎంకే ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులు**

**నీట్, ఎన్ఎల్‌సీ నిరసనకారుల కేసులపైనా కొనసాగుతున్న డిమాండ్లు**



తమిళనాడులో అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో..)

## డి ఎన్ జి ఎస్ ఆధ్వర్యంలో మంత్రిగారికి సన్మానం

నల్లగొండలిసెప్టెంబర్ 2 విజయ కెరటంప్రతినిధి

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ (టీఎన్జీవో) జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న నాగిళ్ల మురళికి పదోన్నతి లభించింది. కో–ఆపరేటివ్ డిపార్ట్మెంట్లో సీనియర్ ఇన్స్పెక్టర్ నుంచి అసిస్టెంట్ రిజిస్టర్ గా పదోన్నతి పొందారులి ఈ సందర్భంగా బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ సేవకులుగా పనిచేస్తూ వారి మన్ననలు పొందాలని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు.ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలులో



(మిగతా 2వ పేజీలో..)

# "మామునూరు.. ఆదిలాబాద్ పనులు స్పీడప్ చేయండి"

**ఆ రెండు విమానాశ్రయాల పనులు వేగవంతం చేయండి**

**మామునూరు, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులపై కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి**

**మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ పూర్తి చేశాం..**

**రెండు వారాల్లో టెండర్లు.. డిసెంబర్‌లో పనులకు శంకుస్థాపన**

**ఆదిలాబాద్‌లో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్‌తో పాటు ఎంఆర్‌వో సదుపాయాలు కల్పించాలి**

**హెలీ టూరిజం అభివృద్ధికి సహకరించాలి.. హుస్సేన్‌సాగర్‌లో సీ**

**ప్లేన్ ల్యాండింగ్‌పై నివేదిక ఇవ్వాలి**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2

తెలంగాణలో విమానయాన రంగాన్ని మరింత విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు కేంద్రం నుంచి సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కోరారు. ఢిల్లీలోని రాజీవ్‌గాంధీ భవన్‌లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో

(మిగతా 2వ పేజీలో..)



## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా రంజకం.. ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమం ఆపలేదు: పొంగులేటి

**వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**సామాన్యుల కష్టాలు తీర్చేందుకు నిరంతరం కృషి చేశామన్న పొంగులేటి**

**రైతు సంక్షేమానికి రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడి**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని



(మిగతా 2వ పేజీలో..)

## "ఎటు చూసినా విధ్వంసం, వికృతమే".. కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై కేటీఆర్ ఫైర్

**కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల**

**కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ విమర్శ**

**రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ**

**రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేయలేదన్న కేటీఆర్**

**కాళేశ్వరం విషయంలో రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ**

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది.



(మిగతా 2వ పేజీలో..)

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన ప్రగతి ఇదే: కవిత

**ప్రజా వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన సాగిందన్న కవిత**

**హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లను కూల్చివేస్తున్నారని మండిపాటు**

**రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ ప్రజల ప్రభుత్వమే వస్తుందని వ్యాఖ్య**

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వెయ్యి రోజుల కాలం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు, నెరవేర్చని హామీలతోనే సాగిందని ఆమె ధ్వజమెత్తారు.గడిచిన వెయ్యి రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల బతుకులను బాగు చేసింది


(మిగతా 2వ పేజీలో..)



## అడిషనల్ డైరెక్టర్ జగన్‌కు చిన్న పత్రికల సంపాదకుల సన్మానం







చిన్న పత్రికల సంపాదకుల ఆధ్వర్యంలో అడిషనల్ డైరెక్టర్ గారికి చిరు సన్మానం నల్లగొండ సెప్టెంబర్ 2 విజయకేరటం ప్రతినిధిఈరోజు చిన్న పత్రికల ఆధ్వర్యంలో అడిషనల్ డైరెక్టర్ సమాచార శాఖ లో పదోన్నతివచ్చిన సందర్భంగా జగన్ సార్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాతంగి దాస్ ఎడిటర్,అక్షిత తెలుగు వ దినపత్రిక షేక్ అహ్మద్ అలీ, ఎడిటర్ ఉక్కు సంకల్పం తెలుగు దినపత్రిక సోమవరపు యాద య్య, ఎడిటర్ ప్రజాభిప్రాయం తెలు గు దినపత్రిక ఎండి మక్సూద్ ఎడిటర్, విజయ కెరటం తెలుగు దినపత్రిక కొమరాజు శ్రీనివాసులు ఎడిటర్ ఫ్లాష్ఇండియా దినపత్రిక తదితరులు పాల్గొన్నారు

## టీజీఎస్ఆర్టీసీలో 1500 కండక్టర్ పోస్టుల భర్తీ: మంత్రి పొన్నం ప్రభాకర్

**1000 రోజుల పాలనలో టీజీఎస్ఆర్టీసీ సాధించిన ప్రగతిని వివరించిన ప్రభుత్వం**

**మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.12,167 కోట్ల ఆర్థిక ప్రయోజనం**

**ఉద్యోగులకు రెండు పీఆర్సీలు, ఐదు డీఏలు.. 4,538 పోస్టుల భర్తీకి చర్యలు**

**ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేసిన మంత్రి పొన్నం**

తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా రవాణా శాఖ, టీజీఎస్ఆర్టీసీ సాధించిన ప్రగతిని ప్రభుత్వం వెల్లడించింది. ప్రజా రవాణాను



(మిగతా 2వ పేజీలో..)

విజయకేరటం
తెలుగు దినపత్రిక

# సం పా దకీయం

## సమాజాన్ని దెబ్బతీస్తున్న కొత్త వ్యసనం

డేటింగ్ యాప్‌లు ఆధునిక సాంకేతికత యొక్క వరంగా ప్రారంభమయ్యాయి. దూరాలు తగ్గించి, జీవిత భాగస్వామిని కనుగొనేందుకు సులభమైన మార్గంగా ప్రచారం చేశారు. కానీ ఈ యాప్‌లు సమాజంపై వేస్తున్న చెడు ప్రభావం రోజురోజుకీ పెరిగిపోతోంది. అవి మానవ సంబంధాలను వాణిజ్యపరమైన వ్యవహారాలుగా మార్చేస్తున్నాయి. ఒకప్పుడు ప్రేమ, వివాహం కుటుంబాలు, స్నేహితులు, సామాజిక పరిచయాల ద్వారా ఏర్పడేవి. ఇప్పుడు స్వైప్ ఒక్కటే సరిపోతుంది. ఫోటోలు, బయోడేటాలు ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనివల్ల వ్యక్తిత్వం, విలువలు, జీవిత దృక్పథం కాకుండా బాహ్య రూపం ప్రధానమైపోయింది. సంబంధాలు.. అవసరం తీరిన తర్వాత వదిలేసే వస్తువుల్లా మారిపోతున్నాయి. ఫలితంగా అసంతృప్తి మిగులుతోంది.నిరంతరం సోషల్ మీడియాలో వెతకడం, మ్యాచ్ రాకపోవడం, గోస్టింగ్, రిజెక్షన్‌లు అనేక మందిలో ఆందోళన, నిరాశ, ఆత్మగౌరవం తగ్గడానికి దారితీస్తున్నాయి. ముఖ్యంగా యువతలో ఇది ఆందోళనకరం. యాప్‌లు డోపమైన్ లూప్‌లను సృష్టించి, వ్యసనంలా మారుస్తున్నాయి. నిజ జీవితంలో సామాజిక నైపుణ్యాలు క్షీణిస్తున్నాయి. ముఖాముఖి మాట్లాడటం, సహనం, సమయం కేటాయించడం వంటి లక్షణాలు తగ్గిపోతున్నాయి. అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో వివాహాలు ఆలస్యం అవుతున్నాయి లేదా తగ్గుతున్నాయి. హుక్‌అప్ కల్చర్ పెరగడం వల్ల స్థిరమైన సంబంధాలు, పిల్లల పెంపకం వంటి బాధ్యతలపై ఆసక్తి తగ్గుతోంది. ఇది దీర్ఘకాలంలో జనాభా, సామాజిక స్థిరత్వంపై ప్రభావం చూపుతోంది. స్త్రీలు, పురుషులు ఇద్దరూ అనే భ్రమలో పడి, ఎవరినీ సరిగా ఎంచుకోలేకపోతున్నారు . డేటింగ్ యాప్ ల వల్ల క్యాట్‌ఫిషింగ్, నకిలీ ప్రొఫైల్‌లు, డబ్బు మోసాలు, లైంగిక దోపిడీలు పెరిగాయి. మహిళలకు భద్రత లేకుండా పోయింది. యాప్‌లు లాభాల కోసం యూజర్ ఎంగేజ్‌మెంట్‌ను పెంచుతాయి.. కానీ వినియోగదారుల భద్రతను కాపాడవు.ఇది సమాజం మొత్తం మీద ప్రభావం చూపుతోంది. ఇవి సంబంధాలను "మార్కెట్"గా మార్చి.. మనుషులను "ప్రొడక్ట్‌లు"గా చూసే మనస్తత్వాన్ని పెంచుతున్నాయి. సాంకేతికత మన జీవితాలను సులభతరం చేయాలి, కానీ మానవత్వాన్ని, సంబంధాల లోతును తగ్గించకూడదు. డేటింగ్ యాప్ యాప్ లు ఉపయోగించే నగరాల్లో బెంగుళూరు మొదటి స్థానంలో హైద్రాబాద్ రెండో స్థానంలో ఉంది. ఈ డేటింగ్ యాప్ ల వల్ల బలహీన మనస్తత్వం కలిగిన వారు తొందరగా ప్రభావితమౌతున్నారు. దీని వల్ల అనైతిక, అక్రమ సంబంధాలు పెరిగిపోతున్నాయి. అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అందుకే డేటింగ్ యాప్‌లను పూర్తిగా నిషేధించాలని కాదు. కానీ వాటి దుష్ప్రభావాలను గుర్తించి, యువతలో అవగాహన పెంచాలి. నిజమైన సంబంధాలు సమయం, సహనం, పరస్పర గౌరవం, బాధ్యత అవసరం. సమాజం ఈ వాస్తవాన్ని గుర్తించి, సాంకేతికతను పరిమితంగా ఉపయోగించాలి. లేకపోతే ఒంటరితనం, అస్థిర సంబంధాలు, బలహీన కుటుంబాలు మన భవిష్యత్తు అవుతాయి.

సమీ, సీనియర్ జర్నలిస్ట్.

## "మామునూరు.. ఆదిలాబాద్ పనులు స్పీడప్ చేయండి"

మొదటి పేజీ తరువాయి)

బుధవారం సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు కీలక విమానాశ్రయ ప్రాజెక్టులు, హెలీ టూరిజం, సీ ప్లేన్ ల్యాండింగ్ తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.

మామునూరు పనులు వేగవంతం చేయాలి

వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసి అప్పగించిందని తెలిపారు. ప్రాజెక్టు పనులకు త్వరగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. రెండు వారాల్లో మామునూరు ఎయిర్‌పోర్టు పనులకు టెండర్లు పిలిచి, డిసెంబర్ నాటికి ప్రక్రియను ఖరారు చేస్తామని తెలిపారు. అదే నెలలో పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు.

ఆదిలాబాద్‌కు ఆధునిక సదుపాయాలు

ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్‌తో పాటు ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) సదుపాయాలను ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. రన్‌వే ఫైనలైజేషన్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయాన శాఖల అధికారులతో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ విమానాశ్రయం అభివృద్ధి పూర్తయితే ఉత్తర తెలంగాణలో విమానయాన, వాణిజ్య కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని సీఎం వివరించారు.

హెలీ టూరిజంపై దృష్టి

తెలంగాణలో హెలికాప్టర్ల ద్వారా హెలీ టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్రం సహకరించాలని రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను హెలీ టూరిజంతో అనుసంధానం చేస్తే పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉందని తెలిపారు. అలాగే హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్‌కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన ప్రగతి ఇదే: కవిత

మొదటి పేజీ తరువాయి)

ఏమీ లేదని, కేవలం కొందరి సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చిందని మండిపడ్డారు. హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం, సంక్షేమ గురుకులాల్లో భద్రత లేక విద్యార్థులు వరుసగా మరణించడం, జాబ్ నోటిఫికేషన్లు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవడం, పంటలకు మద్దతు ధర లేక అన్నదాతల బలవన్మరణాలు పెరిగిపోవడం.. వీటికి తోడు రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించి నేరాలు నిత్యకృత్యం కావడమే ఈ ప్రభుత్వం సాధించిన అసలైన 'ప్రగతి' అని ఎద్దేవా చేశారు. ఉద్యమకారుల నెత్తురు చిందిన నాటి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, ఈ సర్కార్ కాలం చెల్లిపోయిందని హెచ్చరించారు. ప్రభుత్వ అరాచకాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని, ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడి చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో మళ్లీ ప్రజల ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

## టీజీఎస్ఆర్టీసీలో 1500 కండక్టర్ పోస్టుల భర్తీ: మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటి పేజీ తరువాయి)

బలోపేతం చేయడంతో పాటు మహిళలు, ప్రయాణికులు, కార్మికులకు మేలు చేసేలా అనేక సంస్కరణలు చేపట్టామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సంస్థను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని మంత్రి గుర్తుచేశారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 347.36 కోట్ల మంది మహిళలు ప్రయాణించారని, తద్వారా వారు రూ.12,167 కోట్ల ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని వివరించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమయ్యాక ఆర్టీసీ బస్సుల ఆక్యుపెన్సీ రేటు 67శాతం నుంచి 89శాతానికి పెరిగిందని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా 600 బస్సులకు మహిళలనే యజమానులుగా చేసే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామన్నారు.ప్రయాణికుల సౌకర్యార్థం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా టీజీఎస్ఆర్టీసీలో భారీగా కొత్త బస్సులను ప్రవేశపెడుతున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. ఇప్పటివరకు 2,932 కొత్త బస్సులను కొనుగోలు చేయగా, అందులో 1,024 ఎలక్ట్రిక్ బస్సులు ఇప్పటికే రోడ్డెక్కాయని చెప్పారు. హైదరాబాద్ నగరంలో మరో 2,200 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు.ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగులకు రెండు పీఆర్సీలు, ఐదు డీఏలు అమలు చేశామని, ప్రస్తుతం ఒక్క డీఏ కూడా పెండింగ్‌లో లేదని స్పష్టం చేశారు. 1,424 కారుణ్య నియామకాలు చేపట్టడంతో పాటు, గతంలో సర్వీసు నుంచి తొలగించిన 244 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకున్నామని తెలిపారు. 4,538 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా, 1,000 డ్రైవర్, 743 శ్రామిక పోస్టుల నియామక ప్రక్రియ పూర్తయిందని, త్వరలో మరో 1500 కండక్టర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. సంస్థ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయని, సీసీఎస్, పీఎఫ్ బకాయిలను గణనీయంగా తగ్గించామని మంత్రి వివరించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, ఆర్టీసీ విలీన ప్రక్రియను యూనియన్ ఎన్నికల అనంతరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్: సీఎం విజయ్ ప్రకటన

మొదటి పేజీ తరువాయి)

కీలక నిర్ణయం తీసుకుంది. గత డీఎంకే ప్రభుత్వ హయాంలో రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా నిరసనకారులకు భారీ ఊరట లభించినట్లయింది.2021 మే నుంచి 2026 మధ్య కాలంలో అప్పటి ఎం.కె. స్టాలిన్ ప్రభుత్వం సిప్‌కాట్ పారిశ్రామిక వాడ, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై అమానుషంగా వ్యవహరించిందని విజయ్ విమర్శించారు. ఆ సమయంలో రైతులు, ఉపాధ్యాయులపై పలు కేసులు నమోదు చేశారని, అవి ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రజల న్యాయమైన డిమాండ్లకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని విజయ్ స్పష్టం చేశారు. కేసుల ఎత్తివేత నిర్ణయం ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, 'నీట్'కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన విద్యార్థులపై కేసులను ఉపసంహరించుకోవాలని సీపీఐ, ఎన్‌ఎల్‌సీ ఆందోళనకారులపై కేసులను రద్దు చేయాలని పీఎంకే పార్టీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అయితే, ఈ డిమాండ్లపై టీవీకే ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి స్పందన రాలేదు.

## వైఎస్సార్ 17వ వర్ధంతి.. ఇడుపులపాయలో జగన్ నివాళి

**తండ్రి సమాధి వద్ద అంజలి ఘటించిన వైఎస్ జగన్**

**వైఎస్సార్‌ను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంజలి ఘటించారు. తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్సార్ సమాధిని పుష్పగుచ్ఛాలతో అలంకరించి, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానేతను స్మరించుకుంటూ వారు అంజలి ఘటించారు. 2004 నుంచి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, 2009 సెప్టెంబర్ 2న 'రచ్చబండ' కార్యక్రమానికి వెళ్తూ నల్లమల అటవీ ప్రాంతంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన మరణించి 17 ఏళ్లు గడుస్తున్నా, ప్రజలు ఆయన్ను నేటికీ స్మరించుకుంటూనే ఉన్నారు.

## డి ఎన్ జి ఎస్ ఆధ్వర్యంలో మంత్రిగారికి సన్మానం

మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు"ప్రభుత్వ ఉద్యోగులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేపూరి నరసింహ చారి, టీఎన్జీవో మాజీ పూర్వ జిల్లా అధ్యక్షుడు ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి జే.శేఖర్ రెడ్డి, మనోజ్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా రంజకం.. ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమం ఆపలేదు: పొంగులేటి

మొదటి పేజీ తరువాయి)

ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

## "ఎటు చూసినా విధ్వంసం, వికృతమే".. కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై కేటీఆర్ ఫైర్

మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం కనిపిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇది వెయ్యి రోజుల పాలన కాదని.. 'పీడన' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ఈ శతాబ్దపు అతిపెద్ద మోసంగా అభివర్ణించారు. పేదల భూములను నిషేధిత జాబితాలో పెట్టి 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులు పెద్దగా చేయకుండానే రాష్ట్ర ప్రభుత్వం రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు.రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రూ.20 వేల కోట్లు మాత్రమే చేశారని కేటీఆర్ అన్నారు. రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్లపై ఒట్టు పెట్టారని గుర్తుచేశారు. మాఫీ పూర్తిగా చేయకుండా 70 శాతం మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని.. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని నాశనం చేసిందని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో ఢిల్లీకి మూటలు మోయడం, పదవుల కోసం కొట్లాడుకోవడం తప్ప మరేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు పథకాన్ని నిలిపివేసి రాహుల్ బంధుకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగితే కాంగ్రెస్‌ను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలు, లియోనెల్ మెస్సీ కార్యక్రమాలకు భారీగా నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వం, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీతో కలిసి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు.. తెలంగాణలో నిరుద్యోగులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు.

విజయకెరటం
తెలుగు దినపత్రిక



# విద్యార్థులు నిరంతరం శ్రమిస్తేనే విజయం వరిస్తుంది







**విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యం కలిగి ఉండాలి**

**సోషల్ మీడియా ప్రభావంతో యువత ఏకాగ్రత-లక్ష్యాలను కోల్పోతున్నారు**


**అత్యాశతోనే సైబర్ మోసాలు.**

**జిల్లా ఎస్పీ- నరసింహాలి**

**సూర్యాపేట సెప్టెంబర్ 2 విజయకెరటం ప్రతినిధి**

పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి బాలేంల గ్రామ సమీపంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల నందు సామాజిక అంశాలు, సైబర్ జాగ్రక్త్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై సామాజిక భద్రత, సైబర్ మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా భద్రత, లక్ష్య సాధన, ఉన్నత లక్ష్యాలు మొదలు అంశాల గురించి విద్యార్థులను ఉద్దేశించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విజయానికి మధ్య మార్గాలు ఉండవని నిరంతర కృషి, సాధన చేస్తూ లక్ష్యంతో శ్రమిస్తే జీవితంలో మంచి విజయాలు వస్తాయని తెలిపారు. గొప్ప గొప్ప లక్ష్యాలు, పెద్ద ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని యువత విద్యార్థులు ముందుకు సాగాలని జీవితంలో మంచిగా స్థిరపడాలని అన్నారు. సమాజానికి సేవ చేసే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత ఏకాగ్రతను లక్ష్యాలను కోల్పోతున్నారని తెలిపారు. సాంకేతిక సదుపాయం పెరిగిందని, ఇంటర్నెట్ వేగం పెరిగిందని వీటి ద్వారా సోషల్ మీడియాకు ప్రభావితులై చెడు అలవాట్లకు గురి అవుతున్నారని అన్నారు. సాంకేతికత లో మంచి చెడులను గ్రహించి మంచి మార్గంలో నడవాలని సూచించారు.సైబర్ జాగృక్త కార్యక్రమం ద్వారా సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. పూర్వకాలంలో దొంగలు దొంగతనం చేయాలంటే ఇంటికో దుకాణానికో వెళ్లి తాళాలు పగలగొట్టి గోడకు కన్నాలు పెట్టి దొంగతనాలు చేసే వారిని, ప్రస్తుత కాలంలో దొంగ ఎక్కడికి వెళ్లకుండా తెలివిగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. సాంకేతిక వినియోగం వల్ల ఇంటర్నెట్ వినియోగం వల్ల బ్యాంకింగ్ వివరాలు సెల్ఫోన్ ద్వారానే నిర్వహిస్తున్నామని దీని ఆసరాగా చేసుకునీ సైబర్ మోసగాళ్లు అత్యాశ చూపుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, బహుమతులు ఉన్నాయంటూ, లోన్స్ ఉన్నాయంటూ, ఆన్లైన్ వ్యాపారం అంటూ ఆశ చూపుతూ, డ్రగ్స్ కేసులో మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామంటూ భయపెడుతూ వ్యక్తిగత వివరాలను బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించి సైబర్ మోసాలకు గురి చేస్తూ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వాటి నుండి యువత ప్రజలు విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని అపరిచితులు ఎవరైనా వ్యక్తిగత వివరాలను అడుగుతే ఇవ్వకూడదని తెలిపారు. ఈ విషయాల పట్ల తల్లిదండ్రులను ఇతరులను విద్యార్థులు చైతన్యవంతం చేయాలని అన్నారు.విద్యార్థులు మహిళల రక్షణలో పోలీస్ అక్క కార్యక్రమం ద్వారా పటిష్టంగా పనిచేస్తున్నామని షీ టీమ్స్ భరోసా సెంటర్ సిబ్బంది పని చేస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, షీ టీమ్స్ ఎస్సై నీలిమ, పోలీసు సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో వృద్ధ దంపతులకు భరోసా....





**నల్లగొండ సెప్టెంబర్ 2 విజయకేరటం ప్రతినిధి**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం, దుబ్బాతండ కు చెందిన భూక్యా మాల్సుర్ వృద్ధ దంపతులకు అండగా నిలిచి కుమారులకు, కుమార్తెలకు కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు ఆహారం, నివాస వసతి కల్పించాలని వారి మధ్య వున్నా వివాదాలని పరిష్కరించి ఒప్పంద పత్రం రాయించిన సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. ఐతీ. యర్ర మాద కృష్ణారెడ్డి. నల్గొండ జిల్లా అధ్యక్షులు బైరు సైదులు గౌడ్. నేడు వ్యక్తిగత పని నిమిత్తం మిర్యాలగూడ రెవిన్యూ డివిజినల్ కార్యాలయం వెళ్లిన సమయంలో కార్యాలయం బయట వృద్ధ దంపతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి వారి వద్దకు వెళ్లి ఏమి పని మీద వచ్చారు?. ఏమి జరిగింది? అని అడగడం జరిగింది. వృద్ధ దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు. వృద్ధ దంపతుల పేరుపై ఉన్న భూములు పట్టా హక్కులు కుమారులు పొందిన తదుపరి మమ్ములను పట్టించుకోవడం లేదని,పోషణకు, అనారోగ్యం సమస్యలకు డబ్బులు ఇవ్వడం లేదని, ఇబ్బందులు పెడుతున్నారని తెలిపినారు. అప్పుడు అక్కడే వున్నా కుమారులను, కుమార్తెలను పిలిపించి... వృద్ధుల సంరక్షణ చట్టం-2007. సవరణ చట్టం -2011 ల గురించి చెప్పడం జరిగింది. దీని ప్రకారంగా కుమారులకు, కుమార్తెలకు ఇచ్చిన, చేసిన భూమి పట్టా హక్కులు రద్దు పరిచే అధికారం రెవిన్యూ డివిజనల్ అధికారికి కలదు అని వివరించడం జరిగింది. వారి మధ్య వున్నా మనస్పర్ధల కారణంగా వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు వస్తాయని తెలియజేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వృద్ధులను సరిగ్గా చూసుకోవాలని వారి నచ్చజెప్పి వారి వివాదాన్ని పరిష్కరించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ చట్టం సమర్థవంతంగా అమలుకు జిల్లాలో ఫీల్డ్ మేనేజర్, డివిజన్ల వారీగా వారీగా ఆర్డీవోలు సమర్థవంతంగా పనిచేస్తున్నారని, వృద్ధులకు అండగా వుంటున్నారని సమాచార హక్కు వికాస సమితి వృద్ధులకు సహాయం పడే ఆదేశాలు జారీ చేస్తున్న వారికి ధన్యవాదాలు తెలియజేయ్యడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధులను నిరాధారణకు గురి చేసినట్లయితే వారికి అండగా సమాచార హక్కు వికాస సమితి ఉంటుందని వారి హక్కుల రక్షణను సమాచార హక్కు వికాస సమితి వారి వెంట ఉండి పనిచేస్తుందని సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అన్నారు. వృద్ధులకు సహాయం కొరకు ప్రభుత్వం "14567" టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చెయ్యాలని తెలిపినారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘన నివాళి

**నల్లగొండ సెప్టెంబర్ 2 విజయ కెరటంప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతిని ఈరోజు నల్గొండలోని శ్రీనగర్ కాలనీలో మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నల్గొండ మాజీ జెడ్పిటిసిలు గుమ్మల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, కార్పొరేటర్ ఇంతియాజ్, మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల కోటి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాదం అనిల్ తదితరులు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఖయ్యూం బేగ్, ఏదుళ్ల మధుసూదన్ రెడ్డి, తాజుద్దీన్, పిల్లి యాదగిరి యాదవ్, బిక్షం గౌడ్, రామకృష్ణ, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చింత యాదగిరి, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ పోస్టుల జాతర.

**(విజయకెరటం- నల్గొండ ప్రతినిధి)**




నల్లగొండ, సెప్టెంబర్ 1: నల్లగొండలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 26, ట్యూటర్ 11, సివిల్ అసిస్టెంట్ సర్జన్ 09 పోస్టులను 31-03-2027 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కాంట్రాక్ట్ విధానాల్లో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత ధ్రువపత్రాలతో సెప్టెంబర్ 5వ తేదీ ఉదయం 11 గంటల నుంచి సెప్టెంబర్ 10వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రభుత్వ వైద్య కళాశాల, సాగర్ రోడ్, ఎస్ఎల్‌బీసీ, నల్లగొండలోని ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమర్పించాలని చెప్పారు. పూర్తి వివరాలను షషష.స్త్రఎషఝశ్రీస్త్రశీఅఝ.ఱఅ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సత్యనారాయణ తెలిపారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**పేదలు, రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహానేత :**

**డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్**

**వరంగల్,విజయ కెరటం సెప్టెంబర్ 02:**




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వరంగల్ వెంకట్రామ జంక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ చిత్రపటానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ.. వైఎస్సార్ పేదలు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజా నాయకుడని కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఆయన అందించిన పాలన ప్రజల్లో భరోసా నింపడంతో పాటు సంక్షేమానికి కొత్త దిశ చూపిందన్నారు.ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి, ప్రజలతో మమేకమైన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని అన్నారు.వైఎస్సార్ ఆశయాలు, ప్రజా సంక్షేమ విధానాలు కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అయూబ్ పేర్కొన్నారు. ఆయన చూపిన సంక్షేమ బాటలో ప్రజాపాలన కొనసాగించడమే వైఎస్సార్‌కు అందించే నిజమైన నివాళి అని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమాలుద్దీన్, మహమూద్ పాషా, కోదాటి అనిల్, కూచన రవీందర్, గిన్నారపు రాజు, ఎస్.డి. కుతుజ్, జన్ను ఆదాం, అమృతరావు, బండ్ల సురేందర్, యూత్ నాయకులు నిశాంత్, వినోద్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేయూ భద్రతా బాధ్యతలు తెలంగాణ సంస్థలకే!

- **ఆంధ్ర ప్రాంత సంస్థలకు అప్పగించొద్దు**
- **వీసీ కార్యాలయంలో విద్యార్థి సంఘాల నిరసన.. --స్థానికులకే అవకాశం ఇవ్వాలని డిమాండ్**

**వరంగల్ విజయ కెరటం , సెప్టెంబర్ 2:**



కాకతీయ విశ్వవిద్యాలయంలో భద్రతా సేవల నిర్వహణ బాధ్యతలను ఆంధ్ర ప్రాంతానికి చెందిన సంస్థలకు అప్పగించవద్దని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన భద్రతా సంస్థలకే అవకాశం కల్పించాలని కోరుతూ బుధవారం కేయూ ఉపకులపతి కార్యాలయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో భద్రతా సేవల నిర్వహణకు సంబంధించి తెలంగాణ ప్రాంతానికి చెందిన సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా విశ్వవిద్యాలయ అధికారులు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నిరసనపై ఉపకులపతి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. కేయూ భద్రతా సేవల బాధ్యతలను తెలంగాణ ప్రాంతానికి చెందిన సంస్థకే అప్పగిస్తామని ఉపకులపతి స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఆంధ్ర ప్రాంతానికి చెందిన సంస్థకు భద్రతా సేవల బాధ్యతలు అప్పగిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. అవసరమైతే విశ్వవిద్యాలయ బంద్‌కు పిలుపునిస్తామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రాంత యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేయూ అధికారులు తుది నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ (డీఎస్ఏ) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) కేయూ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ (ఎస్ఎస్‌యూ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ స్వేరో, నాయకులు ఉప్పుల శివ, చెట్టుపల్లి శివకుమార్, గుండా వంశీ, వివేక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ 17వ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి

**తిప్పర్తి సెప్టెంబర్ 2 విజయకెరటం ప్రతినిధి**



తిప్పర్తి మండలం కేంద్రంలో దివంగత మహా నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత వైయస్ఆర్ గారు.ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, 108, 104 వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ఆయన సేవలను గుర్తు చేస్తున్నయి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తిప్పర్తి మండల అధ్యక్షులు పాదూరి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, యూత్ కాంగ్రెస్ తిప్పర్తి మండల అధ్యక్షుడు బద్దం సుధీర్, మాజీ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, మరియు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విజయకెరటం
తెలుగు దినపత్రిక

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధికారులతో సమావేశం కలెక్టర్





**నల్లగొండ సెప్టెంబర్ 2 విజయకెరటం ప్రతినిధి**

ఈనెల 5 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, నకిరేకల్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, శంకుస్థాపనకు హాజరుకానున్న దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల ఐదున నల్గొండ జిల్లా, నకిరేకల్ కు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని, ఏరియా ఆసుపత్రి ప్రారంభం తర్వాత బహిరంగ సభకు వస్తారని, అక్కడే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఆయా శాఖల ద్వారా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి జిల్లాలోని గౌరవ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని డిఆర్ఓ ను ఆదేశించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, స్టేజి డయాస్ ,కుర్చీలు, తాగునీరు, టెంట్లు, పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తు, బహిరంగ సభ నిర్వహించే స్టేడియం చుట్టు పక్కల శానిటేషన్ నిర్వహించాలని, పట్టణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్లు, మున్సిపల్ రోడ్లు, పంచాయతీ రోడ్లు, గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు .అలాగే హెలిప్యాడ్ వద్ద పరిశుభ్రతతో పాటు, డబుల్ బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కవరేజ్ కి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని, మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్ల వంటి ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,డిఆర్ఓ దశరథ్,జిల్లా అధికారులు హాజరయ్యారు.

## 28వ డివిజన్ లో పేదలకు కళ్లద్దాల పంపిణ మేయర్

**నల్లగొండ: సెప్టెంబర్ 2 విజయ కెరటం ప్రతినిధి**



సామాజిక సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా ఉండాలని నల్గొండ మున్సిపల్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ లో ఒంటి స్తంభం వద్ద శివాలయంలో మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్థానిక కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 28వ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని మ తెలిపారు. డివిజన్లోని పేదలకు స్థానిక కార్పొరేటర్ ఆధ్వర్యంలో కళ్లద్దాలు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లును అభినందించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం నాయకులు, స్థానిక నాయకులు జెల్లా సత్తయ్య, దాసోజు వాసు, జి. లోహిత్, ఎండి నజర్ భాయ్, జి. పవన్, భాగ్యలక్ష్మి, మండల జ్యోతి ,ఉడత సత్యవతి, అశోక్, నాగరాజు ,సురేష్, గౌడ్, బషీర్, షఫీక్, చెన్నగోని వెంకన్న ,ప్రేమ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 7.8 శాతం వృద్ధి.. అయినా మోదీ 'బంగారం కొనొద్దంటున్నారేంటి?

**బంగారం కొనొద్దని మోదీ మరోసారి పిలుపు**

**విదేశాల్లో పెళ్లిళ్లకూ దూరంగా ఉండాలని విజ్ఞప్తి**

**బంగారం దిగుమతులతో భారీగా విదేశీ మారకం ఖర్చు**

**చమురు ధరల పెరుగుదలతో మరింత ఒత్తిడి**

**జూన్ త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి నమోదు**

దేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధితో దూసుకెళుతోంది. అయినా ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. అవసరం లేకపోతే బంగారం కొనొద్దు.. సరదా కోసం విదేశాలకు వెళ్లొద్దు.. విదేశాల్లో పెళ్లిళ్లు చేసుకోవద్దు అని సూచించారు. దేశం బలంగా ఉన్న సమయంలోనే ఇలాంటి జాగ్రత్తలు ఎందుకు చెబుతున్నారు? దీని వెనుక పెద్ద ఆర్థిక లెక్కే ఉంది.

బంగారంపై ఎందుకంత దృష్టి?

భారత్ తన బంగారం అవసరాల్లో దాదాపు మొత్తం దిగుమతులపైనే ఆధారపడుతోంది. అంటే మనం బంగారం కొన్న ప్రతిసారీ దేశం నుంచి విదేశీ మారకం బయటకు వెళ్తుంది. దిగుమతులు పెరిగితే వాణిజ్య లోటు పెరిగే అవకాశం ఉంటుంది. డాలర్లకు డిమాండ్ పెరిగితే రూపాయిపై కూడా ఒత్తిడి పడుతుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రారంభమైన ఆర్థిక సంవత్సరంలో తొలి నాలుగు నెలల్లో బంగారం దిగుమతులు గత ఏడాదితో పోలిస్తే 32 శాతానికి పైగా పెరిగాయి. జులైలో భారత్ వస్తువుల వాణిజ్య లోటు దాదాపు 32 బిలియన్ డాలర్లకు చేరింది. జనవరి తర్వాత ఇదే అత్యధిక స్థాయి.

చమురు మంటకు బంగారం తోడైతే?

భారత్ తన ముడి చమురు అవసరాల్లో 88 శాతానికి పైగా దిగుమతుల ద్వారానే తీర్చుకుంటోంది. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు, హార్మూజ్ జలసంధి వద్ద అంతరాయాల భయాలు చమురు మార్కెట్లను కలవరపెడుతున్నాయి. చమురు ధరలు పెరిగితే భారత్‌కు మరిన్ని డాలర్లు అవసరమవుతాయి. అదే సమయంలో బంగారం దిగుమతులు కూడా పెరిగితే విదేశీ మారకంపై ఒత్తిడి మరింత ఎక్కువవుతుంది. అందుకే అవసరం లేని దిగుమతుల్ని తగ్గించాలన్నది మోదీ సూచనలోని ప్రధాన ఉద్దేశం.

విదేశాలకు వెళ్లొద్దన్నది ఎందుకు?

విదేశీ పర్యటన అంటే విమాన టికెట్లు, హోటళ్లు, ఆహారం, స్థానిక రవాణా వంటి వాటిపై విదేశాల్లో ఖర్చు చేయడం. ఇక డెస్టినేషన్ వెడ్డింగ్ అయితే ఖర్చు మరింత భారీగా ఉంటుంది. అందుకే మోదీ అన్ని విదేశీ ప్రయాణాలను ఆపాలని చెప్పలేదు. అత్యవసరం కాని పర్యటనలు, విదేశీ పెళ్లిళ్లను మాత్రం మరోసారి ఆలోచించండి అన్నదే ఆయన సందేశం. ఆ డబ్బును దేశంలోనే ఖర్చు చేస్తే స్థానిక వ్యాపారాలు, సేవలకు ప్రయోజనం కలుగుతుందన్నది స్వదేశీ ఆలోచన.

గతంలోనూ ఇదే మాట

మేలో అమెరికా-ఇరాన్ ఘర్షణల ప్రభావం తీవ్రంగా ఉన్న సమయంలోనూ మోదీ ఇదే తరహా పిలుపునిచ్చారు. ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను వాయిదా వేయాలని, అవసరం లేని విదేశీ ప్రయాణాలను తగ్గించాలని కోరారు. పెట్రోల్, డీజిల్ ఆదా చేయడం, ప్రజా రవాణా ఉపయోగించడం, కార్‌పూలింగ్ చేయడం వంటి సూచనలు కూడా చేశారు.

7.8 శాతం వృద్ధి ఉన్నా ఎందుకీ జాగ్రత్త?


జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధి నమోదు చేసింది. ఇది అంచనాల కంటే మెరుగైన ఫలితమే. అయితే మార్చి త్రైమాసికంలోని 8.6 శాతంతో పోలిస్తే వృద్ధి తగ్గింది. ప్రపంచ యుద్ధాలు, చమురు ధరలు, ద్రవ్యోల్బణం, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాల వంటి ముప్పులు ఇంకా ఉన్నాయి. అందుకే ప్రస్తుతం ఉన్న ఆర్థిక బలాన్ని భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

బంగారం ధరలూ మరో కారణమే!





ప్రపంచ అనిశ్చితి కారణంగా బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. ఆగస్టులో అంతర్జాతీయంగా బంగారం ధర దాదాపు 10 శాతం పెరిగింది. ధర పెరిగిన సమయంలో భారతీయుల నుంచి డిమాండ్ కూడా బలంగా ఉంటే బంగారం దిగుమతి బిల్లు మరింత పెరుగుతుంది. అందుకే మోదీ పిలుపు వెనుక కేవలం 'బంగారం కొనొద్దు' అనే మాట మాత్రమే లేదు. విదేశీ మారకాన్ని కాపాడటం, రూపాయిపై ఒత్తిడి తగ్గించడం, ప్రపంచ ఆర్థిక షాక్‌ల ప్రభావాన్ని తగ్గించడం, దేశీయ వ్యాపారాలను బలోపేతం చేయడం వంటి నాలుగు కీలక లక్ష్యాలు ఉన్నాయి.




Printed, Published Edited and Owned by MAKSOOD AHAMED MOHAMED,H.No. 5-8-222/1, Shams Nagar, BTS Nalgonda - 508 001 (Telangana State) Printed at Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA 508 001, (Telangana State), Published From: Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA - 508 001 (A.P.), Editor: MAKSOOD AHAMED MOHAMED Cell: 9908408528